## 11

# స్వాధీనపరచుటకై పోరాటము (4:1-10)

ఇంటర్‌నేషనల్ బైబిల్ కాలేజి విద్యార్థిగా ఉన్నప్పుడు ఒకరోజు ప్రార్థనా సమయంలో సుపరిచితుడైన మరియు వివిధ ప్రదేశాలను తిరిగిన సువార్తికుడు యిలా చెప్పడం విన్నాను, "సంఘమందున ఉన్న మొదటి సమస్య ఏమిటంటే, మనకు ఒకరితో ఒకరు కలిసి వెళ్ళుట ఇంకా తెలియదు." యిట్టిది ముఖ్యముగా యవ్వనస్తులు మరియు పట్టభద్రులు కాని విద్యార్థులలో జరుగు విషయం, అది నా మనస్సున నాటుకొని హత్తుకుపోయిన ప్రతిపాదన. అనేక కారణాలచేత నేను ఆ ప్రతిపాదనకు ప్రభావితుడైయ్యాను. ఈ ప్రతిపాదనను చేసిన ఆయనతో కలిగిన పరిచయము మరియు వారితో ప్రయాణము నా మనస్సును ఎంతో ఆకట్టుకొన్నాయి. తరువాత, మన సహవాసములో అనేక విభేదాలుంటాయనే వాస్తవం నాకు నచ్చింది. 1987లో చేసిన *వేర్ ది సెయింట్స్ మీట్* అను గ్రంథము క్రీస్తు సంఘము యొక్క వేరువేరు 19 చీలికల జాబితాను తెలియజేస్తుంది. చివరిగా, ఎదుగుతున్న, స్పందించే సంఘాలు కొన్ని అనవసరమైన వివాదములు, విభేదాలతో గొడవలతో "తమ కాళ్ళపై తాము షూట్ చేసుకోవడం" లాంటిది. కానీ మన వాక్యభాగమైన యాకోబు 4:1-10లో అలాంటిది కేవలము యొక్క లక్షణమే కానీ సమస్యకాదని చూడగలము.

యాకోబు రచననుండి మనము యాకోబు కాలమునాటి క్రైస్తవులు నేటి క్రైస్తవుల కంటే అంత భిన్నమైన వారుకారని గమనించుచున్నాము. లోపలనుండి మరియు బయటనుండి వచ్చు సమస్యలచే వారి జీవితము పీడింపబడినది. వారు యితరులతో ముఖ్యంగా మరొక వర్గం వారితో సంబంధము కలిగించుకొనలేకుండిరి. అనేకులు తమ విశ్వాసమును తమ ప్రవర్తనపై ప్రభావము చూపుటకు అనుమతించడములేదు. కొందరు అతిగా మాట్లాడుచు - వారు వాదిస్తూ, ఎగతాళిచేస్తూ లేదా తమనుతాము హెచ్చించుకొనిరి. తొలి క్రైస్తవులు ఇంకొక విధంగా మనలాగే ఉండిరని మనము యిప్పుడు చూడగలము: నీతిని ఫలింపజేయుటకు కావలసిన శాంతియుతమైన వాతావరణాన్ని కొనసాగించుటకు బదులు (3:18), "వారు నిరంతరము యుద్ధములు, పోరాటాల వాతావరణములో జీవించిరి" (4:1).

ఒకరితోమరొకరు ఎందుకు సర్దుకొనిపోరు అనే కారణముతో యాకోబు వారిని (మరియు మనలను) ఎదుర్కొనెను.

### పోరాటము (4:1-3)

యాకోబు వెంటనే (4:1), వారి సమస్యకు మూలమును తెలుసుకొనగోరెను. వారి "యుద్ధములకు మరియు పోరాటాలకు" మూలములేమిటో తెలుసుకొనగోరెను. యాకోబు బహిరంగముగా క్రైస్తవులమని ఒప్పుకొనిన క్రైస్తవులతో మాట్లాడుచుండెను. ఆయన "మీలో" అనుమాటను ఉపయోగించెను. క్రీస్తు అనుచరులుగా వారు కలసియుండుట లేదు. మనకు ఆశ్చర్యం కలిగేటట్టుగా, కొన్ని క్రొత్త నిబంధన సంఘములను పరీక్షించినప్పుడు, వారు వారి వారి పరిధిలో భేదాభిప్రాయాలను కలిగియుండిరి. కొరింథీ సంఘసభ్యులు

ఒకరినొకరు న్యాయాలయాలకు ఈడ్చుకొనుచూ, సమాజములో ఒకరితోనొకరు పోటిపడిరి (1 కొరింథీయులకు 6:1-8; 14:23-40). గలతీనందున్న విశ్వాసులు ఒకరినొకరు "కరచుకొని భక్షించుచున్నారు" (గలతీయులకు 5:15). చివరికి పౌలునకు ప్రియమైన సంఘమునందు యిద్దరు స్త్రీలు భేదాభిప్రాయములను కలిగియుండిరని చెప్పుట గమనించగలము (ఫిలిప్పీయులకు 4:2, 3). తొలి సంఘము నందు ఉన్న సమస్యను మరియు 1980లో కూడ కొనసాగుచున్న సమస్యను గూర్చి యాకోబు మాట్లాడుచున్నాడు.

సమస్యను వివరించుటకు యాకోబు వాడిన మాటలు చిత్రమైనవి. బహుశ NIVలోని "జగడములు, మరియు కలహము" అనే తర్జుమా చాలా బలహీనమైనది. యితర తర్జుమాలు (KJV, ASV, RSV) "యుద్ధములు మరియు పోరాటములు" అని తర్జుమా చేసాయి. యాకోబు 4:1-3నందు యాకోబు యుద్ధము అను భాషను విశేషణముగా వాడెను. కానీ యాకోబు వ్యంగ్యముగా తన భాషను వాడుచున్నాడని ఆ మాటల యొక్క శక్తిని మరియు మన మనస్సున పెట్టుకొనిన భయము కలిగించు ఉద్దేశమును తొలగించకూడదు. 20వ శతాబ్ధపు మీడియాలోని ఆధునికత మరియు మనచుట్టూ ఉన్న ప్రపంచములోని యుద్ధములను గురించిన రోజువారి రిపోర్టులు మన హృదయములను కఠినపరచెను. మనము, అన్ని తరముల వారము, యుద్ధము అనే శబ్ద సముదాయములో వ్యక్తిగతంగా లేదా పరస్పర దౌర్జన్యము చేయుచున్నాము అను ఆలోచన చేయుటలో తక్కువ సామర్థ్యము కలిగినవారము. యాకోబు చెప్పుచున్న దానివైపు మన ఇంద్రియ జ్ఞానాన్ని మేలుకొల్పుకొనవలయును. క్రైస్తవుల మధ్యనున్న వివాదము, గొడవలు, పగ, చెడు భావాలను వ్యక్తపరచుటకు యుద్ధము అను మాటను యాకోబు ఎంచుకొనెను. దానిని వ్యక్తపరచడానికి వేరొక మార్గము లేక కాదు కానీ దాని భయంకరమైన స్థితిని వ్యక్తపరచడానికి వేరొక మార్గము లేదు. అతడు చూస్తున్నాడు, మనలను కూడ, దేవుని కన్నుల ద్వారా సంఘములో మనము కలిగియున్న సంబంధాన్ని చూడాలనుకున్నాడు.

శస్త్రవైద్యుని వలె యాకోబు మన శరీరమును పాడు చేయు క్యాన్సర్‌ను ప్రత్యక్షంగా కనుగొనేలా వివరించాడు. యాకోబు కాలము నాటి (మరియు 20వ శతాబ్దము నాటి) క్రైస్తవులు ఒకరితో ఒకరు కలిసి ఉండకుండుటకు కారణము, వారు వారి ఆశలు మరియు భోగేచ్ఛలచే నియంత్రించబడుచున్నారు (4:1బి). నియంత్రణ కొరకు క్రైస్తవుల మధ్య నిరంతర పోరాటము కొనసాగుచునేయున్నది. విశ్వాసుల యొక్క అంతర్గత పోరాటమును వర్ణించుటకు యాకోబు గ్రాఫిక్ భాషను ఉపయోగించెను. మన జీవితము స్వార్థపూరితమైన మరియు నిస్వార్థమైన విషయములను ఎన్నుకొనుటకు నడుమ జరుగు సంఘర్షణగా ఉన్నది.

తప్పుగా ఎన్నిక చేసుకొన్నప్పుడు, అనియంత్రితమైన వ్యక్తిగత కోరిక ఒక క్రైస్తవుని నుండి మరియొక క్రైస్తవుని భావమును మరియు చర్యలను నియంత్రించును (4:2). స్థానిక సంఘాలలో సంబంధ బాంధవ్యాలు ధ్వంసం చేయబడ్డాయనేది స్పష్టమగుచున్నది. ఒక క్రైస్తవుడు మరొకరికి దక్కిన గౌరవాన్ని తనకు కావాలని కోరుకొని దానిని పొందుటకు ఏమేమో చేయుచున్నాడు. వారి పరిస్థితి క్షీణించిపోయినది; వారి కోరికల వలన వారి ప్రార్థనలు కూడ చెడిపోయినవి (4:2, 3).

నేడు మనము ఈ సమస్య కలిగియున్నామా? అవును! "ఎవరు కార్యనిర్వాహకత్వము లేదా ఆధిపత్యము చేయుదురనే" ప్రశ్ననుండి అనేక సమస్యలు తలెత్తుచున్నవి. ఈ

రకమైన సమస్యలు యాకోబు క్రిందటి అధ్యాయములో "సహింపనలవి కాని మత్సరమును వివాదముగా" చెప్పబడిన స్వార్థపూరితమైన కోరికలచే పోషించబడుచున్నవి. మా వద్ద అన్నింటికి సమాధానము కలదు అయినా ప్రజలు నాయకత్వం కొరకు మా వైపు ఎందుకు చూడటం లేదో అర్థం కాలేదని మనం ఒప్పింపబడుతాము. వారు మన వైపు చూడనప్పుడు మనము, వారు మన మార్గము వైపు చూచునట్లు పరిస్థితులను మరియు తంత్రము చేసి ప్రజలు ఒప్పింపబడేలా చేస్తాము.

యాకోబు ఉపయోగించిన భాషాశైలి సమస్యగా ఉంది. అతడు అధికంగా, అతిశయోక్తులను ఉపయోగించినట్టు వినిపిస్తుంది. అందునుబట్టి అల్పకాలపు భిన్నాభిప్రాయాలను మరియు అప్పుడప్పుడు కలుగు కలహములను రూఢిగా తిరస్కరించాలనే భావనను కలిగి ఉంటాము. ఇలాంటి ఆలోచనను మనము స్వీకరించినట్లయితే, మనము మన ఆలోచనలను ఎంత అసంపూర్ణంగా క్రీస్తు విధేయతకు బంధింపబడినవో మాత్రమే చూడగలము. తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగునని యేసు చెప్పుట (మత్తయి 5:21, 22) అతిశయోక్తా? ఎవరైతే ఒకడు తన సహోదరుని ప్రేమించుటలో విఫలమగునో వాడు కయీను వంటివాడు (1 యోహాను 3:11, 12) అని యోహాను చెప్పుట అతిశయోక్తా? స్థానిక సంఘములో సరియైన సంబంధ బాంధవ్యాల ప్రాముఖ్యతను మనమే క్షీణింపచేసాము. ఎవరితోను కలిసిమెలిసి ఉండని స్వల్ప ప్రమాణంలో సంబంధము పెట్టుకొని సహోదరుని లేక సహోదరిపై తప్పుడు ఓర్మితో మనము నవ్వుతుంటాము. ఇద్దరు సభ్యులు కలహిస్తూ ఒకరితో ఒకరు కలిసి వెళ్ళకుండునప్పుడు వారిని చూచి మనము భుజములు ఎగరవేస్తాము. ఎప్పటికినీ "యుద్ధములను" సహించకుండునట్టు లేదా "పోరాటములకు" భుజములను ఎగురవేయకుండునట్టు నేర్చుకొనుట మంచిది.

## స్వార్థమును శిక్షించుట (4:4–6)

నీతి ఫలములు ఫలించు సమాధానమును మన స్వార్థత్వము నాశనము చేయుచున్నది. కాబట్టి, యాకోబు ఈ తీవ్ర స్థితిని తక్కువ చేసెను (4:4). మన స్వార్థత్వము మన మధ్య బాంధవ్యాలను చెరుపుటయే కాదు కానీ అదే మనలను దేవునికి దూరముగా చేయుచున్నది. యాకోబు చెప్పుచున్నది ఏమిటో అర్థం చేసుకోవాలంటే క్రొత్త నిబంధన గ్రంథములలో దేవుని ప్రజలు వధువుగా వర్ణించబడిరని మనము తప్పక గ్రహించాలి. ప్రభువు నందు మన విశ్వాసము "నేను చేస్తా" అనునది కలిగియుంటుంది. దేవుని చిత్తమునకు కాక మరే యితర కోరికకు విధేయులైయుండుట ఆత్మీయ వ్యభిచారముతో సమానము. లోకము స్వార్థపూరితమైన విధానముతో నియంత్రించబడుట దేవునియందలి భయభక్తులకు తగనిది. నియంత్రించునది దేవుడా లేక స్వార్థమా; ఏదో ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. రెండూ ముఖ్యము కానేరవు.

"ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా అను లేఖనము చెప్పునది వ్యర్థమని అనుకొనుచున్నారా?" (యాకోబు 4:5) అను వాక్యము వ్యాఖ్యానకర్త మరియు వెల్లడిచేయువానికి కష్టమైన వాక్యభాగము. ఈ వాక్యములో కొన్ని సమస్యలు ప్రత్యక్షమగుచున్నవి. మొదటగా, "లేఖనము చెప్పునది" అను మాటలు ఏదో ఒక వాక్యభాగము ఎత్తి చూపబడబోవుచున్నది లేదా కనీసం ఊహించబడుతుంది అను నిరీక్షణను

కలిగిస్తుంది. అయితే నిరీక్షణ నెరవేరలేదు. రెండవది, కొంతమంది పండితులు ఎలా వాక్య చివరి సగభాగము తర్జుమా చేయవలసి ఉందనే దానిని వారు కనీసం అంగీకరించలేదు. వేరువేరు తర్జుమాలు దీనిని ఈ విధంగా సూచిస్తాయి: "మనలో నివసించు ఆత్మ అసూయపడుటకు ఇష్టపడును" (KJV); లేదా "మనలో నివసింపజేసిన ఆత్మ ఈర్ష్యను కలిగించుటకు ఆయన ఆశించును" (RSV). ఈ ప్రశ్నలన్నింటికిని సమాధానము యివ్వనప్పటికిని, మన దేవుడు రోషముగల దేవుడని మరియు విశ్వాసులకు ఆయన తన ఆత్మ యిచ్చాడని మరియు రోషమును తప్ప మరి ఏ యితర విరోధమైన ఆత్మను ఆయన వీక్షించలేదు. వ్యక్తిగతమైన ప్రతి హృదయము యొక్క సంపూర్ణ సమర్పణను దేవుడు అపేక్షించుచున్నాడు.

కానీ ఈ రోషముగల దేవుడు కరుణగల దేవుడు. యాకోబు చెప్పుచున్నాడు, "ఆయన ఎక్కువ కృప నిచ్చును; అందుచేత, దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును" (4:6). సమస్త సమర్పణయే దేవుని ధ్యేయమని మనము ముందుగానే ఎరుగుదుము. మనకు కావలసిన వాటికొరకు ప్రభువును వదిలిపెట్టిన సమయాలు కలవని మనమందరము అంగీకరించక తప్పదు. దేవుడు గొప్ప వాటిని కోరుతుంటాడు. మరియు వాటిని నెరవేర్చుటకు కృపను అనుగ్రహిస్తుంటాడు. అయితే, కోరుకోవడం విశ్వాసుల వశము. వారు తమ్మును తాము తగ్గించుకొని దేవుని కృపను అందుకొనవచ్చును, లేదా వారు తమనుతాము పోషించుకొను దృక్పథముతో దేవుని ప్రతిఘటనను అనుభవింతురు.

## ఎంచుకొనుట (4:7-10)

మన స్వార్థపూరిత జీవితమును తప్పించుకొనుటకు మరియు దేవుని వశమునకు అప్పగించుకొనాలి. యాకోబు క్రైస్తవులను తమ కోరికలకు తావునివ్వక "దేవునికి లోబడియుండుడి" (4:7) అని చెప్పెను. ప్రాథమికంగా "లోబడియుండుట" అను పదము మిలటరీ పదానికి చెందినదై "హోదా లేదా క్రింద తరగతి" అను అర్థమిచ్చును స్వార్థస్వభావమును తగ్గించుకొనుటకు క్రైస్తవుడు తననుతాను తప్పక ప్రభువు యొక్క ఆజ్ఞల క్రింద ఉంచుకొనవలెను.

లోబడియుండుట అనేది బైబిల్‌లో కష్టమైన అంశము. ఎంత కష్టమంటే కొన్నిసార్లు మనం ఆగి "అలా అంటే ఏమిటి?" లేదా "దానిని ఎలా చేయగలను?" అని అడగవలెను. కానీ యాకోబు నందు అటువంటి సమస్యలేదు! యాకోబు లోబడుటకు గల నాలుగు మెట్ల జాబితాను తెలియజేస్తూ తన విశ్వాసులకు లోబడుట యొక్క సంపూర్ణ చిత్రమును చిత్రీకరించెను.

*మొదటిది, "అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" (4:7).* చెడ్డదానిని ఆకర్షణీయంగా చేయు సామర్థ్యం తప్ప అపవాదికి క్రైస్తవులపై ఎటువంటి అధికారములేదు. ఒకసారి నీవు ఉత్సాహము ప్రదర్శించి అపవాదికి ఆశ పుట్టించే సాధనములను ఎదిరిస్తే అది నీ యొద్ద నుండి పారిపోవునని యాకోబు వాగ్దానము చేసెను.

*రెండవది, "దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును. ..." (4:8).* మన పాపమును మరియు స్వార్థము మనలను దేవుని యొద్ద నుండి వేరుచేసెను. మనలో ఆ స్వార్థ గుణమును బాగుచేసుకొనుటకు విశ్వాసి తిరిగి దేవునితో సన్నిహిత సంబంధం వైపునకు తిరుగవలెను.

*మూడవది, "పాపులారా, మీ చేతులను శుభ్రముచేసికొనుడి; ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి" (4:8).* ఒకడు ఎంత ఎక్కువగా దేవునికి సమీపస్తుడౌతాడో, అంత ఎక్కువగా తనలోని పాపమును అసహ్యించుకొనును. స్వార్థమనునది శరీరమును మలినము చేసినది, కాబట్టి శుభ్రపరచుట అవసరమైయున్నది. వేరొక మాటలలో "చేతులు" మరియు "హృదయము" అని ఆయన చెప్పునదేమనగా మనము లోపల, బయటను శుభ్రపరచుకొనవలసిన వారమైయున్నాము.

*నాలుగవది, "వ్యాకులపడుడి, దుఃఖపడుడి, యేడువుడి, మీ నవ్వు దుఃఖమునకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి" (4:9)* అని యాకోబు చెప్పుట, క్రీస్తు మాటలను ప్రతిధ్వనించుచున్నది (మత్తయి 5:4), మనము నిజంగా దేవునికి లోబడితే మనం నిజంగా ఓపిక కలిగియుండవలసిన వారమైయున్నాము.

*ఐదవది, "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి అప్పుడాయన మిమ్మును హెచ్చించును" (4:10).* మనము సృష్టించబడిన వారమును మరియు యెహోవా సృష్టికర్త అని గమనించవలసిన వారమైయున్నాము. ఈ గ్రహింపునకు వచ్చినప్పుడు అది మన మనస్సును విధేయత కలిగియుండునట్టుగా చేయును. తమ స్వంత చిత్తమును కాక పరలోకమందుండు తండ్రి చిత్తమును జరిగించు దాసునివలె నడుచుకొనునట్లు గ్రహింపచేయును. యాకోబు ఉన్నతమైన జీవితమును గూర్చి ప్రశంసించి వ్రాశాడు. దేవునికి లోబడియుండుట గొప్ప ఆశీర్వాదములకు దారితీయును. యాకోబు చిత్రీకరించిన చిత్రమేమనగా, ఒక వ్యక్తి దయను అర్థిస్తూ అత్యున్నతమైన రాజు ముందు సాగిలపడుట అయియున్నది. రాజు సింహాసనమును ఆనుకొని అభ్యర్థించు వాని యొక్క తలను నేలనుండి ఎత్తును. రాజు తన అభ్యర్థనను అనుమతించునని తెలుసుకొని ఆ వ్యక్తి గొప్ప ఆనందముతో తన తలనెత్తును.

## ముగింపు

ఈ వాక్యభాగములో యాకోబు చెప్పుచున్నదాని యొక్క ప్రాధాన్యత ఏమిటో చూస్తున్నామా? సహోదరుల మధ్య "యుద్ధములు మరియు పోరాటములు" తీవ్రమైనవిగా గ్రహించబడినవా. ఆ "యుద్ధాలు మరియు పోరాటాలు" మన స్వార్థమైన కోరికలచే కలిగినవని మనము చూస్తున్నామా. ఈ స్వార్థమయమైన కోరికలు మనలను దేవునితో గల సంబంధ విషయంలో వేశ్యలుగా మార్చాయని మనం చూస్తున్నామా! ఈ స్వార్థపరమైన కోరికలనుండి మనము తప్పించుకొనుటకు దేవునికి సంపూర్ణంగా సమర్పించుకొనుటయే మార్గం.

దేవునికి మిమ్మును మీరు సమర్పించుకొన్నారా?